


26న గ్రామగ్రామాన అరుణ పతాకావిష్కరణ


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 25 డిసెంబరు , 2025 | పేజీలు : 06


# గాంజా మత్తు పదార్థాల బారిన పడొద్దు

### బాలుర రెసిడెన్షియల్ పాఠశాలల్లో గాంజా ,మత్తు పదార్థాలను విద్యార్థులు వినియోగించకుండా అవగాహన

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/నల్లగొండ:** విద్యార్థులు గాంజా వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మత్తుమందుల నివా రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బాలుర రెసిడెన్షి యల్ పాఠశాలల్లో గాంజా వంటి మత్తు పదార్థా లను విద్యార్థులు వినియోగించకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు.సంబంధిత సంక్షేమ శాఖల రీజినల్ కోఆర్డినేటర్లు, ప్రిన్సి పాల్స్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. నార్కట్‌పల్లి సమీపంలో ఉన్న కామినేని ఆసుపత్రి లోని డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీని వాసులు ను ఆదేశించారు.జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జనవరి 26 న పాఠ శాల విద్యార్థులతో మత్తు పదార్థాల నివారణ పై ప్రత్యేకంగా రూపకం ప్రదర్శించే విధంగా ప్రణా ళిక రూపొందించాలని చెప్పారు. అలాగే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలల్లో మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, జిల్లాలో పాఠశాలల్లో మత్తు పదార్థాలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో కళాజాత బృందాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి,గిరి జన,సాంఘిక,బి సి సంక్షేమ శాఖల అధికారులు చత్రు నాయక్,శశికళ,సంధ్య,జిల్లా సంక్షేమ అధి కారి కృష్ణవేణి, తదితరులు మాట్లాడారు.

**ప్రమాదాలను పూర్తిగా తగ్గించేలా చూడాల్సిన బాధ్యత అందరిది**

వచ్చే సంవత్సరం జిల్లాలో రహదారి ప్రమాదా లను పూర్తిగా తగ్గించేలా అన్ని శాఖలు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జనవరి1నుండి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసో త్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు ప్రణాళిక రూపొం దించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవించకుండా చూడాలని, అంతే కాకుండా రోడ్డు ప్రమాదాల కారణంగా క్షతగా త్రుల సంఖ్య పెరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రత్యేకించి సంక్రాంతిని దృష్టిలో ఉంచుకొని హైద్రాబాద్‌విజ యవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ ఏర్పడ కుండా ప్రణాళిక రూపొందించాలని, చిట్యాల అండర్ పాస్ ,చిట్యాల లో ట్రాఫిక్ జామ్ ఏర్పడ కుండా రహదారులు క్లియర్ గా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత జాతీయ రహదారుల సంస్థ ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక మున్సిపల్ అధి కారులపై ఉందని తెలిపారు.జాతీయ రహదారుల సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ట్రాన్స్పోర్ట్, ఆర్‌ఎం ఆర్టీసీ ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.


# నల్లగొండ జిల్లాలో నేరాల నియంత్రణ గణనీయమైన తగ్గుదల




సైబర్ నేరాలు..ఆస్తి నేరాలు..మత్తు పదార్థాల నిర్మూలనలాంటి కీలక రంగాల్లో పురోగతి :జిల్లా ఎస్పి

# సూర్యాపేట జిల్లాలో 12శాతం తగ్గిన నేరాలు

సూర్యాపేట జిల్లా పోలీస్ వార్షిక నివేదికను వెల్లడించిన జిల్లా ఎస్‌పి కె నరసింహ్మా




## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలి పారు.ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవి త్రమైనదని ఆయన అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు.ప్రేమను పంచడం,మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రజలు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనం దంగా జీవించాలని,ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షిం చారు.

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవ సోదర సోదరీమణు లకు,తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.యేసు క్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, త్యాగం, సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయి.క్రిస్మస్ పండు గ సమాజంలో మానవత్వం మరియు పరస్పర గౌర వాన్ని మరింత బలోపేతం చేస్తుంది.ఈ పవిత్ర పర్వది నాన ప్రతి కుటుంబంలో ఆనందం,ఆరోగ్యం,సుఖ శాంతులు వెల్లివిరియాలని కోరుకుంటూ క్రిస్టియన్ సోదర సోదరీమణులంద రికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.

### ఎఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** క్రిస్మస్ పర్వది నాన్ని పురస్కరించుకొని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి క్రైస్తవ సోదరీ, సోదరమనులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి సామర స్యాలకు ప్రతీకగా జరుపుకునే ఏసుక్రీస్తు పుట్టిన రోజు పండుగ క్రిస్మస్ అన్నారు. సమాజంలో క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరనీయమని ఏసుప్రభువు జీవనం అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఎల్ల ప్పుడూ ఆ కరుణామయని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరారు.

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, సూర్యా పేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి క్రైస్తవులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన బోధనల ద్వారా మానవాళి సన్మార్గం వైపు నడవాలన్నారు. నిస్సహాయు లపై కరు ణ, సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మాన వాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు. క్రైస్తవ సోదరులందరూ ప్రశాంత వాతావరణంలో ఐక్యతతో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని కోరారు.

### జిల్లా ఎస్‌పి కె. నరసింహ్మా



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** క్రిస్మస్ పండుగ పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్‌పి కె నరసింహ్మా జిల్లా పోలీసు శాఖ తరపున పండుగ శుభాకాంక్షలు బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఉత్సవాలను ప్రజలంతా కలిసిమె లిసి సంతోషంగా జరుపుకోవాలని కోరారు.



## కళ్యాణ లక్ష్మీ పథకం వరం

**ప్రజాపక్షం/మునుగోడు:** నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని మండల ఇన్చార్జి తాహసిల్దార్ నేల పట్ల నరేష్ అన్నారు.మండలానికి మంజూరైన 22 కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే అధికార క్యాంపు కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,ఆర్ఐ చింతనూరి వంశీ,సర్పంచులు అద్దంకి రామలింగయ్య,కదిరే లింగ స్వామి,జాల జంగయ్య యాదవ్,బొల్లం రమేష్ యాదవ్,జీడిమడ్ల సైదులు,వరికుప్పల భువనేశ్వరి విజయ్ పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ గుండు రామాంజీగౌడ్‌కు సన్మానం





**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని రాయిని గూడెం గ్రామ పంచాయతీలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన సర్పంచ్ గుండు రామాంజీగౌడ్, వార్డు మెంబ ర్లను రాయినిగూడెం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైన గుండు రామంజీగౌ డ్ను, వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటి సభ్యులు వినయ్‌గౌడ్, నరేష్‌గౌడ్, అశోక్‌గౌడ్, ఆకుల గోపిచంద్, నాగేంద్ర బాబు, ఎల్లయ్యగౌడ్, అంజయ్యగౌడ్, నర్సింహారావు, నాగరాజు, అరవింద్, సైదులుగౌడ్ పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జనవరి 25న హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ గ్రౌండ్స్‌లో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవ న్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఐద్వా ఆల్‌ఇండియా మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావే శంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కెఎన్ ఆశలత, రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు మద్దెల వినోద, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, మేకనబోయిన సైదమ్మ, రజిత పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడి మృతి



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** టీ తాగటానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద చోటుచేసు కుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలంలోని ద్వారకుంట గ్రామా నికి చెందిన జక్కుల శివ (48) ప్రతిరోజు మాదిరి గానే ద్విచక్ర వాహనంపై కోదాడ పట్టణానికి టీ తాగేందుకు బయల్దేరాడు. ఈ క్రమంలో కోదాడ పట్ట ణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్దకు చేరుకున్న సమ యంలో మేళ్లచెరువు వైపు నుంచి అతివేగంగా వచ్చిన లారీ ఎదురుగా వస్తున్న శివ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శివకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమా చారం అందుకున్న పోలీ సులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదే హాన్ని పరిశీలించారు. అనం తరం పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశా లకు తరలించారు. ఈ ఘట నతో మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోక సంద్రంలో మునిగిపోయారు. రహదారిపై వాహ నాల వేగ నియంత్రణ లేకపోవడమే ఇటువంటి ప్రమాదాలకు కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గ్రూప్- 3లో ఉద్యోగం సాధించిన వెంకటరమణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లి కి చెంది న గౌరిదేవి రామచం ద్రయ్య,వెంకటమ్మ ల కుమా రుడు గౌరిదేవి వెంకటరమణ ఇండస్ట్రియల్ కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ఓడిలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించారు. వెంకటరమణ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. వెంకటరమణ మాట్లాడుతూ మొదట చిన్న ఉద్యోగంలో అయినా జాయిన్ అయి ఆతర్వాత మనం అనుకున్నది సాధించడం సులభ మని రోజు దినపత్రికలు చద వడం,టీవీలో రోజుకు మూడు సార్లు వార్తలు చూడడం నావిజయానికి ఉప యోగపడ్డాయన్నారు.యువ త సోషల్ మీడియా ను ఎంటర్టైన్మెంట్‌కు కాకుండా పోటీ పరీక్షల కు వాడు కుంటే అద్భుతాలు సృష్టించవచ్చని సమయం వృధా చేయడమంటే జీవితం లో వెన్నకుపోవడమేనన్నారు.ఈఉద్యోగం సాధించాటా నికి నాకు తోడు అందించి అమ్మ,నాన్నకు నా కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞ తలు తెలియజేస్తున్నానన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా పోలీస్ సిబ్బంది



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పోలీస్ శాఖలో ఐటీ ఆధారిత సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో విశేష సేవలు అందించిన సిబ్బందిని అదనపు డీజీపీ,పిసిఎస్ఎస్ చైర్మన్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు వారు ఘనంగా ప్రశంసించి రివార్డ్ లు అందజేశారు.క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ సిస్టమ్ వెర్షన్1 వెర్షన్2ల వినియోగాన్ని మెరు గుపరచడంలో,శిక్షణలు నిర్వహించడం,మార్గని ర్దేశం చేయడం, ఇతర ఐటీ ఆధారిత అప్లికేషన్లను పోలీస్ శాఖలో సమర్థంగా అమలు చేయ డంలో,అలాగే రాష్ట్ర ఐటీ సెల్, పిసిఎస్ స్ తో సమ న్వయం సాధించడంలో ఉత్తమ సేవలు అందించిం దుకు నల్లగొండ జిల్లా పోలీసు సిబ్బంది కె. గోవర్ధన్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్,డి. సుదర్శన్ చారి,హెడ్ కాని స్టేబుల్,కట్ల శంకర్,పోలీస్ కానిస్టేబుల్ మిర్యాల గూడ రూరల్ పోలీస్ స్టేషన్,కవిత,పోలీస్ కానిస్టే బుల్,వేములపల్లి పోలీస్ స్టేషన్ ప్రశంసా పత్రాలు అందజేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ వారి సేవలను ప్రశంసిస్తూ,భవిష్య త్తులో కూడా ఇలాంటి ఉత్తమ సేవలు కొనసాగించా లని ఆకాంక్షించారు.

## అంజయ్యగౌడ్‌కు కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాదిగా నియామకం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండ లంలోని తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, న్యాయరంగంలో విశేష అనుభవం కలిగి రంగా రెడ్డి జిల్లా కోర్టుల్లో సేవలంది స్తున్న వట్టికూటి అంజయ్యగౌ డ్ను కేంద్ర ప్రభుత్వం అదనపు న్యాయవాదిగా నియమిం చింది. ఈ సందర్భంగా బుధ వారం మండల కేంద్రంలో గరిడేపల్లిలో వట్టికూటి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ తనను ఈ బాధ్యతకు నియమించినం దుకు కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలి పారు. తన నియామకానికి సహకరించిన సంఘ పెద్దలు, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్‌రావు, లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ పీటం ప్రదీప్, విశ్వహిందు పరిషత్ దక్షిణ క్షేత్ర లీగల్ సెల్ కన్వీనర్ శివప్రసాద్, రాష్ట్ర కన్వీనర్ తోట జస్వంత్, అంకితభా వంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాం క్షలు తెలిపారు. భవిష్యత్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా, అద నపు న్యాయవాదిగా రంగారెడ్డి జిల్లా కోర్టుల్లో నిబద్ధతతో, నిజా యితీగా విధులు నిర్వహిస్తానని అంజయ్యగౌడ్ తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పల్లకి సేవ

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా వారి పల్లకి సేవను అయ్యప్ప స్వామి మాల దారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వాములు స్వామి వారికి హారతులు ఇస్తూ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందల సంఖ్యలో స్వాములు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు, గురుస్వాములు, మాలలు ధరించిన అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.





## నట్టల నివారణకు మందుల పంపిణీ

**ప్రజాపక్షం/చిట్యాల:** మూగ జీవాలు ఆరోగ్య ఉండటానికి ముఖ్యంగా వాటిలో నట్టల నివారణకు మందులను తప్పనిసరిగా వాడాలని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామ సర్పంచ్ ఆవుల సునితయాదయ్య అన్నారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ నట్టల కారణంగా గొర్రెలు, మేకలు అనారోగ్యానికి గురౌతాయని, వాటి నివారణకు కావల్సిన మందులు వాడితే అవి బరువు పెరుగుతాయని సూచించారు. గ్రామ ప్రజలు ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్ర మంలో పశు వైద్యాధికారి శ్రీనివాస్, రైతులు బాతుక శంకరయ్య, బట్టు నర్సింహ్మా, ఆవుల శంకరయ్య, ఆవుల ఆయిలయ్య, లింగ స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలను విజయవం తంగా నడిపించినందుకు మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా రాత్రి, పగలు నిద్ర హారాలు మాని గ్రా మ గ్రామన గస్తీకాసి, రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి ఇచ్చిన ఆదేశాలను పకడ్బందిగా అమలు పర్చిన గరిడేపల్లి ఎస్ఐ నరేష్‌ను బుధవారం మండల యూత్ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్ని లను ప్రశాంత వాతావరణంలో నడిపించిన ఎస్ఐ నరేష్ అని కొని యాడారు. అనంతరం పోలీస్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్య క్రమంలో జైభీమ్ అధ్యక్షులు కొత్తపల్లి దూరే వినోద్, కడప వీర స్వామి, రవి, కొత్తపల్లి మైసయ్య, పిట్ట వెంకటేష్, మచ్చ ఆదాం, మధు, నాగార్జున, పవన్, వేణు, రాజేష్, గౌతమ్ పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నట్టల మందుల పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని సుద్దాల, బ్రహ్మణపల్లి, అనంతారం గ్రామా లలో బుధవారం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల మందులను ఉచితంగా అందజే యడం జరిగింది. ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ మాట్లాడుతూ రైతులు వారి వద్ద గల గొర్రెలు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల మందులను వేయించు కోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పం చ్లు గడ్డమీది మహోదయ్, ఆలకుంట సుధాకర్, పెండ్యాల వినోద్, ఉప సర్పంచ్ లు నగేష్, సంపత్, రాజు, గోపాల మిత్రులు గోవింద్, కృష్ణయ్య, శ్రీను, శేఖర్ రైతులు పాల్గొన్నారు.

## రాముదాదాని అనుగ్రహం పొందాలి



**ప్రజాపక్షం/నల్లగొండ(గుర్రంపోడ్);** దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి గుర్రంపోడ్ మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో నెలకొన్న గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ రాముదాదా ని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాముదాదా అనుగ్రహం పొందాలని అన్నారు.



## ప్రతిభ కనబరిచిన ఎంపిఒ నవీన్‌కు ప్రశంసాపత్రం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025లో ఎన్నికల విధులలో నిశ్పక్షపాతంగా వ్యవహరించి, విధులను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గుడిపల్లి ఇంచార్జీ మండల పంచాయతీ అధికారి వడ్త్య నవీన్ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా అవార్డు తీసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.

## మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడిగా ఉపేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ఆత్మకూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్ ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని జనంపల్లి గ్రామంలో ఇటీవల గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్ బండ సరోజనఅంజిరెడ్డి, పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని నూతన సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల ఉపేంద్ర అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మారగోని మల్లయ్య, శంకరయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## చలో హైదరాబాద్ ఉద్యమ' కళా' కారులు తరలిరావాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ (టియుజెఎసి) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవం తెలంగాణ ఆత్మ గౌరవ నినాదంతో హైదరాబాద్ బషీర్ బాగ్ లో ఈనెల 28న నిర్వహిస్తున్న ఉద్యమ కళాకారుల ధూం ధాం బహిరంగ సభ కరపత్రాన్ని సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టియు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండుమల్ల శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగాల తెలంగాణలో అమరుల త్యాగానికి గౌరవం దక్కలేదని స్వరాష్ట్రం కోసం అన్ని వదులుకొని ఉద్యమించిన ఉద్యమకారులకు ఉద్యోగం,ఉపాధి లేక రోడ్డున పడ్డ పరిస్థితిని చూస్తున్నామని అన్నారు. . 28న హైదరాబాద్లో నిర్వహిస్తున్న బషీర్ బాగ్ తెలంగాణ బహిరంగ సభ కు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో



ఉద్యమ, కళాకారులకు మద్దతుగా గ్రామ ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపన అధ్యక్షులు చిలువేరు అంజయ్య, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కట్ట గాలిభ్ రోషన్, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు వలిగొండ యాదయ్య,పుల్లమోని బిక్షపతి,కట్ట భౌరేష్,వలిగొండ శ్రీనివాసులు,గుండమల్ల లింగస్వామి,మందుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేయడానికి అంగవైకల్యం అడ్డు రాదు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** సమాజ సేవ చేయడానికి అంగవైకల్యం అడ్డు కాదని తెలంగాణ సాంస్కృతిక శాఖ సారది చైర్మన్ వెన్నెల గద్దర్ తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని విరయ్య అన్నారు. బుధవారం వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన వికలాంగుల దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అంగవైకల్యం కలిగిన వారు వృద్ధులకు వికలాంగులకు చేసిన సేవలను గుర్తించి సేవా రత్న అవార్డు అందజేయడం జరిగిందన్నారు. బీబీనగర్ మండలం కోండమడుగు గ్రామానికి చెందిన కనకబోయిన నాగరాజు ముద్దీజ్ చేసిన సేవలను గుర్తించి సేవారత్న అవార్డు పోందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుత్తి కోండ కిరణ్, రాష్ట్ర కార్యదర్శి మెరుగు శివక్రిష్ట, రాష్ట్ర అధ్యక్షులు కాసం క్రిష్ణయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు మీసాల శోభ, సుధాకర్, గౌని యాదగిరి, మహిళా నాయకురాలు గోద యశోద తదితరులు పాల్గొన్నారు.

## సింగారం వాసి సైదులుకు డాక్టరేట్ పట్టా



**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన నకరకంటి సైదులు డాక్టరేట్ పట్టా సాధించాడు.ఇటీవల ఆయన ఆప్టిమైజేషన్ ఆఫ్ ఎలక్ట్రికల్ డిశ్చార్జ్ డ్రిల్లింగ్ ప్రాసెస్ పారామీటర్స్ ఫర్ ప్రెసిషన్ మైక్రో హోల్స్ ఇన్ సూపర్ని 276అనే పరిశోధన అంశంపై తన పిహెచ్‌డీ థీసిస్‌ను ఓస్మానియా విశ్వవిద్యాలయం,యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(ఆటోనమస్), మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో విజయవంతంగా డిఫండ్ చేశారు.ఈ పరిశోధనను అదే విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫసర్ డాక్టర్ పి.లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పూర్తి చేశారు.చిన్న గ్రామం నుండి ప్రయాణం ప్రారంభించిన సైదులు, బి.ఇ,ఎం.ఇ,పిహెచ్.డి విద్యను మొత్తం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఆటోనమస్), ఓస్మానియా విశ్వవిద్యాలయం,హైదరాబాద్‌లోనే పూర్తి చేయడం విశేషం.ఈ సందర్భంగా తన విజయంలో భాగస్వాములైన భార్య, కుటుంబ సభ్యులు, మిత్రులు,సహోద్యోగులు,అలాగే పాఠశాల దశ నుంచి ఉన్న ఉపాధ్యాయులందరికీ వారి ప్రేమ,సహకారం,మార్గదర్శకత్వానికి సైదులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని మునిపంపుల గ్రామాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. బుధవారం గ్రామ పరిధిలోని తుమ్మడబావిడగూడెంలో డాక్టర్ తత్తరి సాయిబాబు సహకారంతో 25ఎల్ఈడీ లైట్లు అందించగా పంచాయతీ సిబ్బందితో విద్యుత్ స్తంబాలకు బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మడబావిగూడెంలో వీధిలైట్లు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా స్పందించి వీధిలైట్లు అందించిన తత్తరి సాయిబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్ట అరుణ్‌కుమార్, పట్టేటి నర్సింహా, అప్పం సురేందర్, బూడిద మారయ్య, శివకుమార్, ప్రవీణ్, రావుల సైదులు, దయాకర్, గంటెపాక సాయికుమార్, కట్ట శివకుమార్ పాల్గొన్నారు.





## రైల్వే బ్రిడ్జి వద్ద నీటి నిల్వతో ప్రయాణీకుల ఇబ్బందులు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** హైద్రాబాద్ నుంచి నల్లగొండకు వెళ్లే రైల్వే మార్గం ట్రాక్ నెంబర్ 419 ఆవరణలో, రామన్నపేట నుంచి సిరిపురం వెళ్లే రైల్వే బ్రిడ్జి వద్ద వర్షాలు పడిన సమయంలో నీరు నిల్వ ఉండి నెలల కొద్ది ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ రైల్వే అధికారుల దృష్టికి తీసుకురాగా స్పందించిన రైల్వే అధికారులు మోటార్లతో నీటిని తోడి తాత్కాలిక పరిష్కారం చేస్తున్నారు. కాని రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని టీడీపీ మండల అధ్యక్షుడు మీర్జా ఫజ్‌బేగ్ అన్నారు. వర్షాలు పడినప్పుడుల్లా బురదగా మారి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ శాశ్వత మోటార్లు ఏర్పాటు చేయాలని, ఇతర పరిష్కార మార్గాలు చేసి ప్రయాణీకుల ఇబ్బందులు తొలగించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల సత్యం, పట్టణ శాఖ అధ్యక్షుడు దిండిగల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విద్యాసదస్సు విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఈనెల 28, 29 తేదీల్లో జనగాంలో జరగనున్న టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్ కోరారు. బుధవారం మండల మహాసభలో నూతన మండల అధ్యక్షులుగా నీలం శేఖర్, ఉపాధ్యక్షులుగా లలిత, ఘాసీరాం, ప్రధాన కార్యదర్శిగా మంకాల కుమారస్వామి, కోశాధికారిగా కర్నె త్రివేణిప్రసాద్, ఎఫ్‌డబ్లుఫ్ మండల కన్వీనర్‌గా మేడి మధుబాబును ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర విద్యాదసుసకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో దొడ్డి స్వామి, కంచి రవికుమార్, అనిల్‌కుమార్, మట్టారెడ్డి, బాసరాజు యాదగిరి, వోర్సు వెంకటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## 6వ వార్డు ప్రజలకు ఊరట

### ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**ప్రజాపక్షం/హాలియా:** కాలువలో జమ్మూ,వ్యర్థాలు పెరిగిపోయి నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం తో ఆనీరు హాలియా మున్సిపాలిటీ లోని 6వవార్డులో కి వెళ్లడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయాన్ని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఆయన తక్షణ స్పందించి ఎన్ఎస్పి అధికారులకు పేరూరు మేజర్ల పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని ఆదేశించారు.దీంతో ఎన్ఎస్పి అధికారులు బుధవారం పేరూరు మేజర్‌లో పేరుకుపోయిన జమ్మును,వ్యర్థాలను జెసిబి సహాయంతో తొలగించారు.కాలువలో నీటి ప్రవాహం సక్రమంగా వెళ్లడంతో దీని పరిధిలో ఉన్న 6వ వార్డు ప్రజలకు ఊరట లభించింది.తమ సమస్యను తెలుసుకొని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.





## రామన్నపేట సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** పట్టణ సర్పంచ్‌గా ఎన్నికైన గరిక సత్యనారాయణను బుధవారం రామన్నపేట వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సర్పంచ్‌ను తన నివాసంలో కలిసిన సంఘం నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. రామన్నపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు మల్లయ్య, గండికోట రాములు, గొలుసుల ప్రసాద్, దండుగుల సమ్మయ్య, వల్లపు సమ్మయ్య, రాములు, నరసింహా, రవి, శివరాత్రి సమ్మయ్య, కుమార్, రాజశేఖర్, నాగరాజు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు** : మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని చందేపల్లి గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు కందరపు కిష్టయ్య అన్నారు. బుధవారం మండలంలోని చందేపల్లి గ్రామంలో ఎల్ ఎస్ ఎ మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మూగ జీవాలకు ఉచితంగా నట్టాల నివారణ మందులను వేశారు. అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ బొట్ల నగేష్, సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి లను ఎల్ ఎస్ ఎ మహేందర్ యాదవ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు సభ్యులు బోట్ల సంజీవ, చిర్ర బాల సిద్దయ్య, చిర్రా నర్సయ్య, బోట్ల రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఎస్ పోలీస్ కమిషనర్, ఎస్ఆర్ ఎడ్యుకేట్‌ను కలిసిన గ్రామ సర్పంచ్

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని కొంపల్లి కాంగ్రెస్ గ్రామ సర్పంచ్ జంగాల సాయమ్మ (రవీందర్) బాధ్యతలు చేపట్టినందున డెక్క కిషోర్ బాబు (ఐపీఎస్ )గుల్బర్గా పోలీస్ కమిషనర్ కర్ణాటక,ఎస్ఆర్ బోస్ అడ్వకేట్ మిత్రుడును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మిత్రుడు కొంపల్లి గ్రామ సర్పంచిగా నూతన బాధ్యతలు స్వీకరించినందున శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధి సమస్యలు విద్య,వైద్యం,పారిశుద్ధం గ్రామ అభివృద్ధి డెవలప్మెంట్ అంశములపై లోతైన అధ్యయనం చేస్తూ చర్చించడం జరిగింది.



# కులవృత్తుల సంఘాలకు ప్రభుత్వాల సహకారం



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలం ఇబ్రాహింపురం గ్రామంలో కుమ్మరసంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన్ జిల్లా అధికారులు బీసీ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి గారు, సైదులు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పోచమ్మతల్లి కుమ్మరసంఘం కమిటీ నూతన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా సభ్యుల నిర్ధారణ,ఎంక్వైరీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాలు కులవృత్తుల సంఘాలకు భరోసాగా నిలిచే పథకాలకు అర్హులుగా ఉండాలంటే ముందుగా గ్రామంలో సంఘ కమిటీ రిజిస్ట్రేషన్ ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వ పరంగా రిజిస్ట్రేషన్ నమోదు చేసుకుంటే భవిష్యత్ లో ప్రభుత్వ పరంగా లబ్ధిచేకూరే అవకాశం ఉంటుందని, ప్రభుత్వాల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు తీగుళ్ల ఆంజనేయులు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి ప్రభాకర్, కోశాధికారి నాగాయపల్లి వెంకటయ్య,సభ్యులు కొలనుపాక బాలరాజు, నాగాయపల్లి శివరాములు, నాగాయపల్లి శ్రీనివాస్, తీగుళ్ల బాల నర్సయ్య, కొండల్, సత్యనారాయణ, దశరథ, శ్రీనివాస్, ఇజ్జగిరి ఉదయ్, నాగాయపల్లి చందు, నాగాయపల్లి లక్ష్మి, కవిత, ఇజ్జగిరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రుల పట్ల పోలీసుల మానవత్వం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : బైక్ పై వెళ్తున్న యువకులను బోలేరోవహనంతో ఢీ కొట్టి ప్రమాదంలో నెత్తురోడుతున్న క్షతగాత్రులపై పోలీసులు మానవత్వం చూపి వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించిన సంఘటన బోధన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామ పరిసరాలలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం బుధవారం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు యువకులకు ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యి నెత్తుటి మడుగులో కొట్టుమిట్టాడుతున్న క్షతగాత్రులను చూసి కొందరు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీస్ బృందం సంఘటన స్థలానికి చేరుకుని వెంటనే అంబులెన్స్ ఫోన్ చేసి గాయపడ్డ వారందరినీ పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంబులెన్స్ లో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో కాళ్లు విరిగిపోయి గాయపడిన వారిని చూసి చలించి మానవత్వం చూపిన కానిస్టేబుల్ స్వామి గౌడ్ బృందం చూపిన సమయస్ఫూర్తికి ప్రశంసించడం గమనార్హం.

# నేడే క్రిస్మస్...విద్యుత్ దీపాలతో సిద్ధమైన చర్చిలు

ప్రపంచవ్యాప్తంగా ఒకేరోజు జరుపుకునే పండుగ...

యేసయ్య నామ స్వరంతో మారుమోగనున్న చర్చిలు..






**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** డిసెంబర్ 25న యేసు క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా ఒకే రోజు జరుపుకునే పండుగ క్రిస్మస్. ఈ పండుగ సందర్భంగా చర్చిలన్నింటిని ప్రత్యేక అలంకరణ చేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దుతారు.క్రిస్మస్ రోజు రాత్రి 12 గంటల నుంచి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి,పలు క్రీస్తు గీతాలను ఆలపిస్తారు.అనంతరం కేక్ కటింగ్‌లు చేసి బహుమతులు పంపిణీ చేస్తారు. శాంతా క్లాజ్, క్రిస్మస్ చెట్లు, కేరోల్స్‌తో సందడి చేస్తారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహించింది.జిల్లావ్యాప్తంగా ఇప్పటికే చర్చిలన్నీ ముస్తాబు చేశారు.రంగురంగుల విద్యుత్ దీపాలతో మెరిసిపోతున్నాయి.అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో ఉన్నహౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్,గడియారం సెంటర్లో ఉన్న తెలుగు బాప్టి చర్చ్,హైదరాబాద్ రోడ్లో ఉన్న షాలోమి చర్చ్,అదేవిధంగా దేవరకొండ రోడ్డు,ముషం పల్లి రోడ్లో చర్చిలు క్రిస్మస్కు సిద్ధం చేశారు.క్రిస్మస్ రోజును కరుణామయుడు,లోకరక్షకుడైన యేసుక్రీస్తు బెత్లెహేములో జన్మించిన రోజుగా భావిస్తారు, అందుకే డిసెంబర్ 25న జరుపుకుంటారు. బైబిల్‌లో ఖచ్చితమైన తేదీ లేనప్పటికీ, రోమన్ సామ్రాజ్యంలో ఉన్న సోల్ ఇన్విక్టస్,యేసు జననంతో అనుసంధానించి,ఈ తేదీని నిర్ణయించారు. చీకటి తర్వాత వెలుగు అనే సందేశాన్ని ఈ పండుగ తెలియజేస్తుంది. అదేవిధంగా ఈ పండుగ ప్రేమ, శాంతి,ఆనందాన్ని పంచుతుందని, ప్రపంచవ్యాప్తంగా అందరూ నమ్ముతారు.







## సెమీ క్రిస్మస్ సంబరాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** క్రీస్తు జన్మదిన వేడుకను పురస్కరించుకొని ఓసిఎస్ఎస్‌టిబిసి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఫాదర్ రెవరన్ జీవన్,ఫాదర్ రెవరెండ్ కిరణ్‌లు ప్రపంచ శాంతిని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈసందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ టీఎస్ క్రిస్టోఫర్,ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ సెక్రటరీ పసల శోరయ్య, వైఎంసిఏ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ టీఎస్ విలియమ్స్,రోహిత్ ఈఎన్టి హాస్పిటల్ వ్యవస్థాపకులు డా. ఎమ్మెస్ ఇమ్మానుయేల్,డాక్టర్ రోహిత్,వై ఎంసిఏ నల్లగొండ జిల్లా లీగల్ అడ్వైజర్ డి.లింగస్వామి,ఫీల్డ్ వైస్ చైర్మన్ టి ఎలీషా,టీఎస్ ఫ్రాన్సిస్ , బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హాష్మీ,సెక్రటరీ అష్రాఫ్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలో జాలుబాయి, లక్ష్మీపురం గ్రామాల్లో బుధవారం 4314 గొర్రెలు, మేకలకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువైద్యులు నట్టల నివారణ మందులను పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జె.వెంకట్‌రెడ్డి ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ప్రభుత్వం జీవాలకు ఉచితంగా అందించే నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాలుబాయితండా సర్పంచ్ రమేష్‌నాయక్, లక్ష్మీపురం సర్పంచ్ ఆవుల మర్లరెడ్డి, ఉపసర్పంచ్ మట్టపల్లి సైదులు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్‌రావు, డాక్టర్ చింత జ్ఞానేశ్వర్‌ప్రసాద్, ఎస్.దుర్గారమాదేవి, సిబ్బంది కృష్ణ, నాగరాజు, శ్రీకాంత్, నాగేందర్, సుభానా, అజహర్, వాలియా, నారాయణ, నరసయ్య, శ్యామ్, అశోక్, విజయేందర్, కాంతమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని గొర్ల మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీనారాయణ, పశు వైద్యాధికారి శిరీష అన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. మాట్లాడుతూ జీవాలకు వచ్చే వ్యాధుల నివారణకు నట్టల నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిల్కపల్లి లక్ష్మీనారాయణ, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ పాల్గొన్నారు.

## ఎఎస్ఐ మల్లేష్ ఎస్ఐగా పదోన్నతి



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అస్పల మల్లేష్‌కు ఎస్ఐగా పదోన్నతి లభించింది. స్వగ్రామం మంచాల మండల కేంద్రంలో వెనకబడిన కుటుంబంలో జన్మించి 1990 సంవత్సరంలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యి అంచలంచెలు గా ఎదిగి ఎస్సైగా పదోన్నతి లభించడం తో మోటకొండర్ మండల ప్రజల అభినందనలు తెలియజేస్తున్నారు.

# సర్వమత సామరస్యానికి ప్రతీక క్రిస్మస్



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని పాఠశాలలో ముందస్థ క్రిస్మస్ వేడుకలను బుధవారం రోజున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘణంగా జరుపుకున్నారు. ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. శాంతక్లాజ్ వేషధారణలో విద్యార్థులు పాఠశాలలో హడావుడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, షేక్ షమీమున్నీసా బేగం, ఎస్ జ్యోతి, ఎం ధనలక్ష్మి , పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, ఏ మౌనిక, ఆసియా, సంపూర్ణ, స్వప్న, లింగస్వామి, కీర్తి, ఏఓ పోలా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** శాంతి, ప్రేమ, సేవాభావాలను ప్రపంచానికి చాటిచెప్పిన క్రిస్మస్ పండుగ వేడుకలు బుధవారం కోదాడ పట్టణ విజన్ కళాశాలలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అంజద్, డైరెక్టర్లు షరీఫ్, అశోక్, సైదిరెడ్డి, సాధిక్, సీతరాం, శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని వాగ్దేవి హై స్కూల్‌లో బుధవారం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ జాల జ్యోతిబాబు, నిడిగొండ గంగాధర్‌లు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి, మౌనిక, స్వతంత్ర, సుష్మా, కళ్యాణి, రుక్సన, నాగ మనోజ్ఞ, గృహలక్, సునిత, ఉపేంద్ర, ఇంద్రజ, పుష్ప పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** మున్సిపాలిటీ కేంద్రంలోని సన్‌షైన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిబ్,క్రిస్మస్ అలంకరణలతో ,శాంతా క్లాస్ వేశాధరణలలో పాఠశాల విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో నిర్వహించన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపల్ రవికాంత్, వినయ్, స్వప్న మేరి, నిరీక్షణ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా ప్రేమ విందు కార్యక్రమం జనగాంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఏఎస్ఐ సురేందర్ రెడ్డి సర్పంచ్ లు లోడే రవి, ముత్యాల అంజయ్య, కరెంటోత్ శ్రీను, మేకల రామనరసింహ, తోటకూరి శంకర్, విశ్వవాణి చర్చి పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.










**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్యాంపస్లోని 'విజ్ఞాన్ కళాతోరణం' వేదికగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, అధ్యాపకులు , సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ కెరల్స్ పాటలు, నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి.





## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని కామునిగూడెంకి చెందిన నోముల అయిలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి గౌడ సంఘ నాయకులు బీసు చందర్ గౌడ్, పంజాల నర్సయ్య, లోడి మధు, తీగల రాములు, తీగల సూర్యయ్య, మాద రవి, లోడి శ్రీశైలం, బీసు శ్రీహరి, రాగటి ఆనంద్, శ్రీశైలం, నరేష్, పరుశరములు, శంకర్, నవీన్, మల్లేష్, భాస్కర్, భిక్షపతి, సందీప్ మహేందర్ నవీన్ తదితరులు గ్రామస్తుల, దాతల సహకారంతో వారి కుటుంబానికి 47,000 ఆర్థిక సహాయం అందజేశారు.

## గ్రామాలభివృద్ధికి నూతన సర్పంచ్‌లు కృషి చేయాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** గ్రామాలభివృద్ధికి నూతన సర్పంచ్‌లు కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివి రామచందర్ రావు, మండల పంచాయితీ అధికారి ఎన్ భూపాల్‌రెడ్డిలు కోరారు. బుధవారం మండలంలోని నూతనంగా ఎన్నికైన 16 గ్రామ పంచాయితీల సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం నూతన సర్పంచ్‌లకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త మోటార్ ప్రారంభం



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాన్ని సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి చేసి చూపించారు. 12వ వార్డులోని గంగోలి ఇంటి వద్ద ఉన్న బోరు రాక పోవడంతో బుధవారం కొత్త మోటార్‌ను బిగించి వార్డు ప్రజలకు నీళ్ళు అందించారు. ఇదేవిధంగా మునుముందు అభివృద్ధి పనులను దశలవారీగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, నాయకులు మైబెల్లి, జంగాల పుల్లయ్య, కారింగుల కొండ, సర్వయ్య, దాసు బ్రహ్మం, ఎర్రంశమ్మిరెడ్డి, షేక్ రఫీ, పేరు బొంగు శీను, నెంబర్ శ్రీను, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి అండ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తమతోపాటు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. వివరాల ప్రకారం నాగారం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ శీలం కమలాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా 2009 బ్యాచ్‌కు చెందిన మిత్రులు తోటి మిత్రుల నుండి రూ.2లక్షల 67వేల మొత్తాన్ని సేకరించి కమలాకర్ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్ కానిస్టేబుళ్ళు జె శ్రీకాంత్, టి నరేష్, కె సైదులు, సిహెచ్ దుర్గాప్రసాద్, జోసెఫ్, మధుకర్, రవి, జానిమియా పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



**- బోనకల్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం భట్టి**

**ప్రజాపక్షం/ బోనకల్ :** తెలంగాణలోని గ్రామాలభివృద్ధే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని ముష్టికుంట్ల నుంచి చిరునోముల వరకు రూ.3.45కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్దే లక్ష్యంగా రహదారి సదుపాయాలు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ రోడ్డు ద్వారా గ్రామాల మధ్య రాకపోకలు సులభమవుతూ వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్యం వంటి రంగాలకు మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ప్రజల అవసరాలు తీర్చటమే మా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని, గ్రామాలు అభివృద్ధి చెందిన నాడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా నేతలు, వివిధశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటి కళాశాలలో ఎంసిఏ స్వాగత వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి కళాశాలలో మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఏ) మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగత వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఎంసిఏ విద్యార్థులు ఇంజనీరింగ్‌కు దీటుగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులు డిగ్రీ అర్హతతో పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలను సైతం అందిపుచ్చుకోవచ్చునని ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాలలో పిజి కోర్సులైన ఎంబిఏ, ఎంసిఏ, ఎంటెక్ కోర్సులపై ప్రత్యేక శ్రద్ధవహించి శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. కోడింగ్, అప్టిట్యూడ్ కోర్సుల్లో కూడా ప్రత్యేక శిక్షణ అందిస్తూ ప్రైవేటు, సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రవేశ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వైస్ ఛైర్మన్ శ్రీ చైతన్య తెలిపారు. ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలకు సైతం తమ విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ బిటెక్‌తో పాటు పిజి కోర్సులను అటానమస్ హోదాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్న్ షిప్స్, వర్క్‌షాప్స్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిబింబ్ పేరుతో నిర్వహించిన స్వాగత వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ క్రీడా పోటీల్లోని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, ఎంసిఏ విభాగాధిపతి ఎస్. నాగమణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు






**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. యేసుక్రీస్తు జన్మించినటువంటి పశువుల పాకను ఏర్పాటు చేసి బాలేసును అందులో కూర్చోండబెట్టారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా విద్యార్థులు యేసుక్రీస్తును స్తుతించుచూ పాటలు పాడి నృత్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతాక్లాజ్ ప్రధాన ఆకర్షణగా నిలిచి విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ మనం తెలిసి తెలియక చేసిన పాపాలను క్షమించడానికి ఈ భూమి మీద అవతరించిన శక పురుషుడు యేసుక్రీస్తు డిసెంబర్ 25 క్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని మనం క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకుంటున్నాం. క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగానికి ప్రతీకగా నిలుసుతదని, సాటి మనిషిపై దయ, కరుణ, జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలని ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాములన్న రాజకీయాలకు ఎంట్రీ..?



**-కార్యకర్తలతో సమావేశాలు**
**-పూర్తిస్థాయిలో నియోజకవర్గ రాజకీయాల్లోనే ఉండేందుకు ప్రణాళిక?**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మాజీ శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ పూర్తిస్థాయి రాజకీయాల్లోకి గత కొన్ని రోజులు విరామం తర్వాత అడుగుపెడుతున్నట్లు సమాచారం. గత శాసనసభ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ గత రెండు సంవత్సరాలుగా రాజకీయ పార్టీలకు దూరంగా ఉంటూ నియోజకవర్గంలో అప్పుడప్పుడు పర్యటనలో పాల్గొంటూ ఉన్నారు. ప్రస్తుతం రాములన్న చూపు మరల వైరా నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో కేటాయించినట్లు తెలుస్తుంది. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో పర్యటనలు చేసేందుకు ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యల పట్ల పోరాటం చేసేందుకు రాములునాయక్ మరోసారి రాజకీయంలో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వైరా నియోజకవర్గంలో ఐదు మండలాల్లోని తన సానుభూతిపరులతో చర్చలు జరుపుతూ ఉన్నట్లు సమాచారం. అయితే ఏ రాజకీయ పార్టీలో అనేది కాకుండా ప్రస్తుతం తన సొంత ఏజెండాతోనే రామున్న అనే ఇమేజ్‌తోనే నియోజకవర్గ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సాధించారు. వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు, జూలురుపాడు మండలాల్లో ఇప్పటికే రాములునాయక్ అనుచర బృందం ఉంది. 2026 నూతన సంవత్సరంతో పూర్తిస్థాయి రాజకీయంలో రాములునాయక్ తన ముద్రను వేసుకున్నరు. మండలాలవారీగా ప్రతిరోజు గ్రామాలను ఎంచుకొని మరల ప్రజల మధ్యలోనే ఉండేందుకు రాములన్న సిద్ధమయ్యారు. రాములన్న రాకతో నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అనేది కూడా వేచిచూడాలి. ఎందుకంటే అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాంగ్రెస్ నాయకుల్లో చాలామంది రాములునాయక్‌ను అత్యంత సన్నిహితంగానే ఉన్నారు. అయితే రాములునాయక్ పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో రాజకీయాల్లో రీఎంట్రీ కావడంతో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతాయో వేచిచూడాల్సిందే.

## భారీగా గంజాయి పట్టివేత



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఖమ్మం హైవేపై సుమారు కోటిరూపాయల విలువ చేసే గంజాయి పట్టుబడింది. అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం వద్ద వాహన తనిఖీల్లో గంజాయి రవాణా చేస్తున్న డిసిఎం కంటైనర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడు రిజిస్ట్రేషన్ కలిగిన ఓ డిసిఎం కంటైనర్ లోని క్యాబిన్ సీక్రెట్ లాకర్‌లో గంజాయిని గుర్తించిన పోలీసులు సుమారు రెండు వందల కేజిల గంజాయి ప్యాకెట్లను సీజ్ చేశారు. పట్టుబడిన గంజాయి బహిరంగ మార్కెట్‌లో రూ.98లక్షలు వరకు ఉంటుందని, వ్యాన్‌తో పాటు ఎస్కార్ట్‌గా వచ్చిన ఇన్నోవా కార్‌ని, నలుగురు వ్యక్తుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఒరిస్సాలో కొనుగోలు చేసిన గంజాయిని రహస్యంగా తమిళనాడు చైన్నెకి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు ప్రాథమికంగా వివరాలు తెలుస్తున్నాయి.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని పాపటపల్లి గ్రామంలో గల సెయింట్ జెవియర్స్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన వేడుకలను హెచ్ఎం సిస్టర్ రీనా, పాదర్ సుధాకర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. క్రిస్మస్ తాత, నృత్యాలతో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ ఆటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సోలిపురం గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ముందు రాజకీయాలు చేయాలి తప్పా ఎన్నికలు అనంతరం గ్రామాభివృద్ధికి అందరూ కలిసి సమిష్టి కృషితో అభివృద్ధికి పాటుపడాలని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. సోలిపురం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన నూనావత్ సమ్మక్క అశోక్ మాజీ సర్పంచ్ హలావత్ శ్రీను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఎస్సై జగదీష్ మాట్లాడుతూ గ్రామంలో కులమతాలకు పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన సోలిపురం పాలకవర్గానికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేశ్య, సమత, అంజయ్య, కోటయ్య, మాల్సూర్ , మదర్, బాలు, లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపులు, బోర్లకు మరమ్మతులు



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామ పంచాయతీలో చేతి పంపులు, బోర్లకు మరమ్మతులు చేపట్టారు. బుధవారం సర్పంచ్ బి. రమాదేవి రాజా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చేతి పంపులు, బోర్లకు మరమ్మతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ త్రాగునీటికి ఏమైనా సమస్యలు వచ్చినా నీటి ఎద్దడిని నివారించేందుకు చేతి పంపులు, బోర్లకు మర్మతులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దారా శ్యామ్, నాయకులు పి. రాజా, కిరణ్, పంచాయతీ సిబ్బంది సందీప్ పాల్గొన్నారు.

## అదనాన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** అండర్ 14 స్టేట్ లెవల్ బాక్సింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన కోయచలక గ్రామానికి చెందిన ఎస్‌కె అదనాన్‌ను గ్రామస్తులు సన్మానించారు. బుధవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బాక్సింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన అదనాన్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలుసుపాటి శేషయ్య, ఉప సర్పంచ్ మాధంశెట్టి హన్మంతరావు, నాయకులు చెరుకూరి పూర్ణచందర్‌రావు, మేళ్లచెరువు రాంప్రసాద్, చెరుకూరి సీతారాములు, అమరం అప్పారావు, మడుపు సత్యనారాయణ, జయరాజు, హరి, లక్ష్మి నారాయణ, వెంకటేశ్వర్లు, ఏసుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పిఎస్ కన్స్ట్రక్షన్, పిఎస్ సోలార్ సిస్టం నిర్వాహకుడు ఫణితి సైదులు సుమారు 80 కార్మికులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఫణితి సైదులు మాట్లాడుతూ యేసు చూపిన మార్గంలో శాంతి నెలకొందని ఆయన అన్నారు. ప్రభువు చల్లని దీవెనలతో పదిమందికి సాయం చేసే శక్తి ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఎంతోమందికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.